క్లుప్తంగా

టీటీడీ నిత్యాన్నదానానికి 10 టన్నుల కూరగాయల అందజేత



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): తిరుమల తిరుపతిలో జరిగే నిత్యాన్నదానికి కూరగాయలు వితరణ చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దాతలు నిమ్మగడ్డ చంద్రశేఖవర్మ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి 10 టన్నుల కూరగాయల లారీని స్థానిక మొగల్రాజపురంలోని సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ రోడ్డులో లారీకి పూజలు చేసి జెండా ఊపి తిరుమలకు శనివారం పంపారు. వెంకటేశ్వర భక్త సమాజం ప్రతినిధులు యలమంచిలి ఈశ్వరరావు, తోటకూర రాజా, చలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

21న శ్రీచక్ర నవ ఆవరణార్చన

మధురానగర్(విజయవాడసెంట్రల్): అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీ పీఠంలో ఈ నెల 21వ తేదీ శుక్రవారం శ్రీధర్మపరిషత్ మహాసంస్థానమ్ ఆధ్వర్యాన శ్రీశివకామేశ్వరి అమ్మవారికి శ్రీ చక్ర నవ ఆవరణార్చన నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర వరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం పౌర్ణమి కలిసి రావటంతో తాము ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తామన్నారు. ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

గోవధ చట్టరీత్యా నేరం

డీసీపీ హరికృష్ణ



గోవధ నిషేధం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన డీసీపీ హరికృష్ణ, అధికారులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గోవధ చట్టరీత్యా నేరమని, ఎట్టి పరిస్థితులలోనూ గోవులను, దూడలను చంపకూడదని డీసీపీ హరికృష్ణ తెలిపారు. బక్రీద్‌ను పురస్కరించుకుని పాటించాల్సిన నియమాలపై శనివారం ఆర్టీసీ వర్క్ షాపు రోడ్డులోని ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో మత పెద్దలు, పోలీసు, రెవెన్యూ, వెటర్నరీ, వీఎంసీ అధికారుల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న డీసీపీ హరికృష్ణ మాట్లాడుతూ.. చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. పశువులు పూర్తిగా నిరుపయోగంగా ఉన్నాయని ప్రభుత్వం నియమించిన పశు వైద్యుడు సర్టిఫై చేయాలన్నారు. సర్టిఫికెట్ ఉన్నప్పటికీ ప్రభుత్వ అనుమతి ఉన్న కబేళాల్లో మాత్రమే వధించాలని సూచించారు. రోడ్లపై, ఇళ్లలో ఎక్కడ పడితే అక్కడ పశువులను వధించడం, మాంసం విక్రయాలు చేయడం నేరమని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ అధికారులతో సహకరించాలని కోరారు. నగరంలో పోలీస్, పశుసంవర్ధక శాఖ, ట్రాన్స్ పోర్ట్, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖా అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సామరస్య పూర్వక వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో గోవధ నిషేధ చట్టం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఏసీపీలు మురళీకృష్ణ రెడ్డి, రత్నరాజు, కోటేశ్వరరావు, భాస్కరరావు, తహసీల్దార్ కిషోర్‌బాబు, వీఎంసీ అధికారులు, మత పెద్దలు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా చండీ పారాయణ, శ్రీచక్రార్చన



పంచముఖ ఆంజనేయ స్వామికి తమలపాకులతో అర్చన



చండీ పారాయణ చేస్తున్న అర్చకులు



చండీహోమం నిర్వహిస్తున్న అర్చకుడు

వైభవంగా కొనసాగుతున్న రామలింగేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): విజయదుర్గా రామలింగేశ్వర స్వామివార్ల దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం విశేష పూజలు, పారాయణలు నిర్వహించారు. శనివారం ఉదయం ప్రధాన దేవతామూర్తి అనుష్టానం, పారాయణలు, హోమాలు, బలిహరణ, విమాన గోపురం దేవతా మూర్తుల సంప్రోక్షణ వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు జరిపించారు. అవ్వారి ఉమా శంకర దీక్షిత శర్మ పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపకులు, పురోహితులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పవన్‌కుమార్ శర్మలు పూజాది కార్యక్రమాలను జరిపించారు. పంచముఖ ఆంజనేయ స్వామివారికి విశేషంగా తమలపాకులతో అర్చన నిర్వహించారు. రామలింగేశ్వర స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించిన అనంతరం విశేషంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో కొడారి వెంకటేష్, దేవి చైతన్య దంపతులచే శాంతి కల్యాణోత్సవాన్ని జరిపించగా, పలువురు ఉభయ దాతలు, భక్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని వీక్షించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో చండీ పారాయణలు, శ్రీచక్రార్చనను ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం శ్రీకల్యాణి సాయి సంకీర్తన నాట్య మండలికి చెందిన జక్కిలంక రాజారావు బృందంచే హనుమాన్ చాలీసా పారాయణ, సంకీర్తన జరిగింది. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు, ఉభయ దాతలు పాల్గొన్నారు.

నేడు పూర్ణాహుతి

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో పూర్ణాహుతి జరుగనుంది. పూర్ణాహుతితో మూడు రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం నగరోత్సవ సేవతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి.

రేపు మెగా నేత్ర వైద్యశిబిరం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): అమరావతి ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం(పాతశివాలయం) ఆవరణలో మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ గౌరవాధ్యక్షుడు వావిలాల రజనీకాంతశర్మ తెలిపారు.
దేవదాయ, ధర్మదాయ శాఖ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శిబిరంలో అత్యాధునిక యంత్రాల సాయంతో వైద్య పరీక్షలు చేయటం, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఆలయ సిబ్బంది, భక్తులు, ఆలయ పరిసర ప్రాంతాల్లోని దుకాణాల యజమానులు, సిబ్బంది అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దుర్గమ్మకు నృత్య నీరాజనం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు బెంగళూరుకు చెందిన స్మితా శ్రీపతి కళాబృందం శనివారం నృత్య నీరాజనాలను అర్పించింది. శనివారం సాయంత్రం అమ్మవారికి పంచహారతుల సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలోని ధర్మపథం కళావేదికపై స్మితా శ్రీపతి బృందానికి చెందిన పలువురు చిన్నారులు భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శన అనంతరం కళాబృందానికి చెందిన చిన్నారులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.

గురు బ్రహ్మ, గురు శిరోమణి పురస్కారాల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): సర్వేజనాః సుఖినోభవంతు సేవా సంస్థ ఆధ్వర్యాన గురుపౌర్ణమి పురస్కరించుకుని పలు రంగాల్లో శిష్యులకు శిక్షణ ఇస్తున్న గురువుల అద్భుతమైన ప్రతిభ, సేవలను గుర్తించి వారికి 'గురుబ్రహ్మ గురు శిరోమణి-2024' పురస్కారంతో సత్కరించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాష్టారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక చేసిన గురువులకు జూలై 14వ తేదీ ఆదివారం హైదరాబాద్‌లో గురువులకు వందనం పేరిట పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా సత్కరిస్తామన్నారు. అర్హత కలిగిన గురువులు వారు అందించిన సేవలను వివరిస్తూ ఈ నెల 25వ తేదీలోపు 'సర్వేజనా సుఖినోభవంతు' డోర్ నెం. 1-20-164, పోస్టు, తిరుమలగిరి, గోకుల్ నగర్, వెంకటాపురం, సికింద్రాబాద్-15 చిరునామాకు దరఖాస్తులు పంపించాలని ఆయన కోరారు. వివరాలకు 96523 47207 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కొనసాగుతున్న ఆపరేషన్ డీ సిల్టింగ్



పనులను పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరంలో వర్షం పడితే డ్రెయిన్ల నుంచి వచ్చే నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా అధికారులు నిరంతరం పరిశీలించాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. వర్షం పడినప్పుడు పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడకుండా, వర్షం కారణంగా చోటుచేసుకుంటున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని నీటిని తోడేయాలని ఆదేశించారు. అజితసింగ్‌నగర్ - కండ్రిక నుంచి డీస్నీల్యాండ్ మీదుగా రైల్వే ట్రాక్ దగ్గర గల సుమారు 10 కిలోమీటర్ల దూరం ఉన్న మేజర్ ఔట్ ఫాల్ డ్రెయిన్లలో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ముస్తాబాద్ 33 తూముల ద్వారా ఔట్ ఫాల్ డ్రెయిన్‌లో నీటి ప్రవాహంతో రైల్వే మూడో లైను నిర్మాణ పనులకు భంగం కలగడంతో రైల్వే సిబ్బందిని సమన్వయం చేసుకుని సిల్టును తొలగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్, ఇంజినీర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాటీ లివర్‌పై నిర్లక్ష్యం తగదు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఫ్యాటీ లివర్ వ్యాధి ప్రస్తుతం ఎక్కువ మందిలో కనిపిస్తోందని, దానిని నిర్లక్ష్యం చేస్తే సిరోసిస్ ఆఫ్ లివర్, క్యాన్సర్‌లకు దారితీసే అవకాశం ఉందని సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ నూరే పవన్‌కుమార్ అన్నారు. సూర్యారావుపేటలోని మానస ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఫైబ్రో స్కాన్ అనే అధునాతన పరికరం ద్వారా లివర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. ఆల్కాహాలిక్‌లో ఎక్కువగా కనిపించే ఈ సమస్య నాన్ ఆల్కాహాలిక్‌లో కూడా స్థూలకాయం, సెంట్రల్ ఒబెసిటీ, కంట్రోల్‌లో లేని మధుమేహం, కొన్ని రకాల వైరస్, మందుల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధిని ఫైబ్రోస్కాన్ ద్వారా నిమిషాల వ్యవధిలో గుర్తించవచ్చని చెప్పారు. మందులు, ఆహారపు అలవాట్లు, రోజు వారీ వ్యాయామం, స్థూలకాయులు బరువు తగ్గించుకోవడం వంటి ప్రక్రియల ద్వారా వైద్య చికిత్సలో ఫ్యాటీ లివర్‌ను రివర్స్‌బుల్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఆర్కే అయోధ్య, డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.

'సంపద సృష్టించడం సీఎం చంద్రబాబుకు తెలుసు'

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రాభివృద్ధి ద్వారా సంపద సృష్టించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుసునని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పేర్కొన్నారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీల సమావేశంలో వైఎస్ జగన్ వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. పార్టీ క్యాడర్, నాయకులు వెళ్లిపోకుండా ఉండేందుకే ఎవరూ అధైర్యపడవద్దని, శాసనమండలిలో తమకు బలం ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శాసనమండలిని రద్దు చేయాలని యత్నించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇప్పుడు అదే దిక్కయ్యిందని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ సీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ, దేవినేని అవినాష్‌లు చంద్రబాబుపై అనేక అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, అయినా వారిపై కక్ష సాధింపు చర్యలు వద్దంటున్న పెద్ద మనిషి చంద్రబాబు అన్నారు. వైఎస్ జగన్ అవినీతి కేసులను వేగవంతంగా విచారణ చేయాలని కోర్టులో పిల్ వేస్తానని చెప్పారు.

ఘనంగా ముగిసిన సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు



విశేష అలంకరణలో స్వామి, అమ్మ వార్లు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): దావు బుచ్చయ్య కాలనీ శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో శనివారం ఆలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరి రోజైన శనివారం స్వామివారికి విశేషంగా అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణలతో శాంతి కల్యాణోత్సవం జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రేపు ఐజీఎంసీ స్టేడియంలో ఈదుల్ అజ్‌హా నమాజు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మునీర్ అహ్మద్ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): బక్రీద్‌ను పురస్కరించుకుని ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈదుల్ అజ్‌హా నమాజు నిర్వహిస్తున్నట్లు ఆ కమిటీ జనరల్ సెక్రటరీ మునీర్ అహ్మద్ షేక్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నమాజుకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను స్టేడియంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా బక్రీద్ సందర్భంగా సామూహిక ఈదుల్ అజ్‌హా నమాజు నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఉదయం 7 గంటలకు ఈద్ నమాజు, 7.30 గంటలకు ఈద్ సందేశం ఉంటుందని చెప్పారు. ఈ నమాజులో ముస్లింలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇహపరలోకాల సాఫల్యం పొందగలరని కోరారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ కోశాధికారి ఎండీ అన్వర్ పాషా, కార్యదర్శి ఎండీ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు కార్మిక నేత సుబ్బారెడ్డి



సుబ్బారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): కార్మికుల హక్కుల కోసం తుది శ్వాస వరకు పోరాడిన తిరుమారెడ్డి సుబ్బారెడ్డి చిరస్మరణీయుడని పలువురు కార్మిక నాయకులు కొనియాడారు. మాజీ కార్పొరేటర్, సీఐటీయూ నగర అధ్యక్షుడు టి.సుబ్బారెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా భవానీపురంలోని ఐరన్ యార్డ్‌లో శనివారం నివాళులర్పించారు. ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు, సీపీఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, యూటీఎఫ్ మాజీ నాయకులు తిరుపతిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఠా కార్మికుల కోసం నగరంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన సుబ్బారెడ్డి ఎత్తిన ఎర్ర జెండా విడువకుండా కడ వరకు కార్మికుల పక్షాన పోరాడిన కార్మిక యోధుడని పేర్కొన్నారు. కార్మికుల కుటుంబాల్లో అందరికీ బీమా అమలు అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఇల్లు లేని కార్మికులకు ఇల్లు కేటాయించాలని, వారి బిడ్డలకు కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వం ఉచిత విద్య అందించాలని కోరారు. ముఠా ఆటోలపై పోలీస్, ఆర్టీఓ అక్రమ కేసులు అరికట్టాలన్నారు. నాయకులు రోశయ్య, ఎ.వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, కె వెంకట రమణ, రామారావు పాల్గొన్నారు.

రికవరి ఆఫీసర్ వారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ నెం.0891-2957045, ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

PROCLAMATION OF SALE-CUM-E-AUCTION SALE NOTICE

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
ఆర్.పి. నెం. 723/2017లో ఒ.ఎ.నెం. 686/2015

1. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రాబ్యాంక్), లబ్బీపేట బ్రాంచ్, విజయవాడ వెర్సస్ మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ & ఇతరులు మరియు మధ్యనున్న ఒ.ఎ.నెం. 686/2015 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సబ్ సెక్షన్ (22), సెక్షన్ 19 పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ తేది. 04-12-2017న జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
2. ఆర్.పి.నెం. 723/2017 నందు సూచించిన ప్రొసీడింగ్స్ ప్రకారం ఈ దిగువ పేర్కొన్న సర్టిఫికెట్ ఋణగ్రహీతల నుండి రూ॥ 117,49,02,297.33 పై॥ (Rs. 6,05,85,877.33 పైలు సంవత్సరానికి @15.75% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో, రూ॥ 11,17,63,270/- సంవత్సరానికి @15.25% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో, రూ॥ 76,93,84,644/- సంవత్సరానికి @15.50% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో, రూ॥ 23,31,68,506/- సంవత్సరానికి @14.75% వడ్డీతో పాటు పెరిగిన వడ్డీ రేటు సంవత్సరానికి 2% చొప్పున నెలవారి ముగింపుతో) 21-09-2015 నుండి నెలవారి వడ్డీతో రికవరీ సర్టిఫికెట్ మరియు వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, మొదలైనవి ఈ దిగువ ఋణగ్రహీతలనుండి తిరిగి వసూలు చేయబడును.

(CD 1) మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ : డోర్ నెం. 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010. మేనేజింగ్ డైరెక్టర్.
(CD 2) శ్రీ వెంకట రామారావు అవ్వ, చైర్మన్ / డైరెక్టర్, మెసర్స్ అగ్రిగోల్డ్ ప్రాజెక్ట్స్, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డోర్ నెం. 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.
(CD 3) శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు, మేనేజింగ్ డైరెక్టర్ - హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-40, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.
(CD 4) శ్రీ ఎ.సీతారామారావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, కాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్ట, హైదరాబాద్-500082.
(CD 5) శ్రీ ఎవిఎస్ఎన్ రావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-39, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.
(CD 6) శ్రీఏవి శివరాం డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, కాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్ట, హైదరాబాద్-500082.
(CD 7) శ్రీ వెంకట ప్రణవ సత్య వెంకట కనక దుర్గా ప్రసాద్, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 20-6-152, చల్లా కాంతారావు వీధి, రామలింగేశ్వరరావుపేట, మూడవ లేన్, విజయవాడ-520003.
(CD 8) మెసర్స్ రిత్విక్ ఎనర్జీ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.
(CD 9) మెసర్స్ ఖ్లారియన్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.
(CD 10) మెసర్స్ అగ్రిగోల్డ్ ఎక్జిమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఏ.వి.ఎన్. శర్మ (కార్పొరేట్ గ్యారంటార్), 40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.
(CD 11) మెసర్స్ డ్రీమ్‌ల్యాండ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఏ.వి. రామారావు (కార్పొరేట్ గ్యారంటార్), ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.
(CD 12) మెసర్స్ అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ ఏ.వి.ఎస్.ఎన్. రావు (కార్పొరేట్ గ్యారంటార్), అగ్రిగోల్డ్ టవర్స్, 6-3-680/ఎ/బి, కాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, హైదరాబాద్-500082.
(CD 13) మెసర్స్ సాయి రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్, శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు (కార్పొరేట్ గ్యారంటార్), డోర్ నం.40-6-3, ప్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

3. రూ॥ 177,49,02,297.33 పైసలు (తేది. 20-09-2015 వరకు లెక్కించబడిన వడ్డీ మరియు ఖర్చులు) తేది.20-09-2015 నాటికి రికవరీ ప్రొసీడింగ్స్‌లో భవిష్య వడ్డీ, ఖర్చులు మొదలైనవి.
4. సర్టిఫికెట్ డెటార్స్‌కు చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింది తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, బిడ్‌పామ్ దాఖలు చేయు ఆఖరితేది, రిజర్వుధర, బయానా, బిడ్ పెంపు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది. 23-07-2024, సా॥ 4.00 గం॥ల వరకు, వేలం తేది. 25-07-2024

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర (రూ॥లలో)	ధరావత్తు (రూ॥లలో)	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం*
షెడ్యూలు - ఏ యొక్క ఐటమ్ నెం.22	1391.95 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన కమర్షియల్ భవనం	17,35,00,000/-	1,75,00,000/-	10,00,000/-	ఉ॥11.00 నుండి మ॥12.00 గం॥ ల వరకు
షెడ్యూలు - ఏ యొక్క ఐటమ్ నెం.23	1483 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన కమర్షియల్ భవనం	14,15,00,000/-	1,41,50,000/-	10,00,000/-	మ॥12.00 గం॥ల నుండి మ॥01.00 గం॥ వరకు

* ఇ-వేలం సమయం : ప్రతిసారి 5 నిముషాలు ఆటో ఎక్స్‌టెన్షన్ విధానంలో పొడిగించబడుతుంది. అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినట్లయితే, వేలం సమయం 5 నిముషాలు పొడిగించబడుతుంది.

5. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు : మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణికృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com
6. ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌పారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
7. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు బయాన మొత్తమును RTGS/NEFT/Funds బదిలీ విధానం ద్వారా అకౌంట్ నెం. 172911980050000, అకౌంట్ పేరు : INWARD RTGS, బ్యాంక్ & బ్రాంచ్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆసెట్ రికవరీ బ్రాంచ్, IFSC కోడ్ UBIN0817295 అకౌంటునకు జమ అగునట్లు చెల్లించి, మరియు పైన పట్టికలో తెలిపిన ఆఖరు తేదీ లేదా అలోగా అవసరమైన వివరాలతో అనగా బయాన డిపాజిట్ ఋజువు, పాన్ కార్డు, చిరునామా & ఐడి ఋజువులను బిడ్ పారంలతో దాఖలు చేయాలి మరియు భర్తీ చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని పై డాక్యుమెంట్ల స్వయం ధృవీకృత కాపీలను జతపరచి క్రింది సంతకం దారునికి 13-04-2023 సా॥ 04.00 లకు లేదా అలోగా చేరునట్లు రిజిష్టర్డు పోస్టు / స్పీడు పోస్టు/ కొరియర్ ద్వారా పంపవలెను. పోస్టల్ జాప్యములు పరిశీలించబడవు.
8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు ఏదేని విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్స్ మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్ కాపీలను పరిశీలించటం వేలం వివరాలు తెలుసుకొనుటకు శ్రీ పరేశ్‌కుమార్ మహంతి, ఏజియమ్ (మొబైల్ నెం. 7069233666, ల్యాండ్ లైన్స్ 08919518082) ఇ-మెయిల్ ఐడి : ubin0817295@unionbankofindia.bank వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ / అధీకృత అధికారి ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డరుకు అందజేస్తారు.

ఆస్తి వివరములు : షెడ్యూలు-ఏ : ఐటమ్ నెం.22 : విజయవాడ, బీసెంట్ రోడ్, గాంధీనగర్, మల్లిఖార్జునరావు వీధి, అసెస్‌మెంట్ నెం.107776,107777, 107778, 107779, 107780, డోర్ నెం. 14-20-27 కలిగిన మొత్తం 1421.59 చ॥గ॥ల ఆస్తి CD-12 కు చెందినది. రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 6434/2010, తేది. 22-12-2010 డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ, కృష్ణా జిల్లా. ఈ క్రింది రెండు భాగాలుగా కలిగి ఉన్నది.
పార్టు-1 : విజయవాడ, గాంధీనగర్, ఎన్.టి.ఎస్ నెం.941/1 (పార్టు), రెవెన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 17, బ్లాక్ నెం.31 కలిగిన 1283.21 చ॥గ॥ల విస్తీర్ణంలో కమర్షియల్ భవనం ఆస్తి. హద్దులు : తూర్పు : పార్టు-2 ఇక్కడ ఆస్తి & పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి, దక్షిణం : శ్రీ ఎన్.రవిప్రసాద్ శ్రీపాద హోటల్ ఆస్తి, పడమర : డా॥ మల్లిఖార్జున వీధి, ఉత్తరం : బీసెంట్ రోడ్.
పార్టు-2 : విజయవాడ, గాంధీనగర్, ఎన్.టి.ఎస్ నెం.941/1 (పార్టు), రెవెన్యూ వార్డు నెం. 8, మున్సిపల్ వార్డు నెం. 17, బ్లాక్ నెం.31 కలిగిన 138.38 చ॥గ॥ల విస్తీర్ణంలో కమర్షియల్ భవనం ఆస్తి. హద్దులు : తూర్పు : పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి 52', దక్షిణం : శ్రీ ఎన్.రవిప్రసాద్ శ్రీపాద హోటల్ ఆస్తి 23'6", పడమర :పార్టు-1 ఇక్కడ ఆస్తి54', ఉత్తరం : పి.ఆర్.జనరల్ స్టోర్ యొక్క ఆస్తి, 23'6"
అందుబాటులో ఉన్న అసలు విస్తీర్ణం 1391.95 చ॥గ॥లు
ఐటమ్ నెం.23 : విజయవాడ, గాంధీనగర్, ఆంధ్రరత్నరోడ్, ఎన్‌టిఎస్ నెం. 771, మున్సిపల్ వార్డు నెం. 10, రెవెన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం.28, కొత్త అసెస్‌మెంట్ నెం.111169, డోర్ నెం. 26-2-28ఎ, కలిగిన సెల్లార్, గ్రౌండ్ మరియు మొదటి అంతస్తుతో కూడిన 1483 చ॥గ॥ల కమర్షియల్ భవనం కాంప్లెక్స్ CD-11 కు చెందినది. రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 6431/2007, తేది. 16-07-2007 డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, విజయవాడ, కృష్ణా జిల్లా. హద్దులు : ఉత్తరం : ఆంధ్ర రత్న రోడ్, దక్షిణం : సాంబమూర్తి రోడ్, తూర్పు : టి.రాఘవయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర: రామ్ అవ్వాస్ రీసార్ట్స్ & హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 4 జూన్, 2024న జారీచేయడమైనది.)

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరి ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం